మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం


దిన పత్రిక

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 183 | గురువారం 01 - 01 - 2026 | పేజీలు: 8 | వెల: 4


## కార్మిక శాఖ కు " సెస్ " చెల్లించాలి



3లో..



## హాలీవుడ్ స్టైల్ చోరీ

**- జర్మనీలో బ్యాంకు లాకర్లు ఖాళీ**
**- సొరంగం తవ్వి 3 వేలకుపైగా లాకర్లు ఓపెన్**

మన గళం డెస్క్ : జర్మనీలోని ఒక బ్యాంకులో సభ్యసమాజాన్ని విస్మయానికి గురిచేసే భారీ చోరీ జరిగింది. వరుస సెలవులతో నాలుగు రోజుల పాటు మూసి ఉన్న బ్యాంకును లక్ష్యంగా చేసుకున్న దొంగలు, పక్కనే ఉన్న పార్కింగ్ గ్యారేజ్ నుంచి సొరంగం తవ్వి లోపలికి చొరబడ్డారు. బ్యాంకులోని 3 వేలకు పైగా లాకర్లను తెరిచి ఖాతాదారులు దాచుకున్న నగలు, నగదు, విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. మొత్తం చోరీ విలువ సుమారు రూ.300 కోట్ల వరకు ఉండవచ్చని పోలీసులు అంచనా 2 లో..



### కదిలే వ్యాన్‌లో సామూహిక

## అత్యాచారం

**- అర్ధరాత్రి దాటిన తర్వాత రెండు గంటల పాటు నరహింస**

మన గళం డెస్క్ : హర్యానాలోని ఫరీదాబాద్‌లో సభ్యసమాజం తలదించుకునే దారుణ ఘటన చోటుచేసుకుంది. కదులుతున్న వ్యాన్‌లో 28 ఏళ్ల యువతిపై ఇద్దరు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ఘాతుకం జరగగా, మంగళవారం తెల్లవారు జామున ఆమెను వాహనం నుంచి బయటకు తోసేశారు.పోలీసుల కథనం ప్రకారం, బాధిత మహిళ సోమవారం రాత్రి ఇంటికి 2 లో..




### ప్రళయ క్షిపణుల విజయవంతమైన

## సాల్వో ప్రయోగం

**- త్వరిత వరుసలో రెండు ప్రళయ క్షిపణుల ప్రయోగం**

మన గళం, న్యూఢిల్లీ : న్యూ ఇయర్ ఈవ్ సందర్భంగా దేశ రక్షణ రంగంలో భారత్ కీలక విజయాన్ని సాధించింది. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ) దేశీయంగా అభివృద్ధి చేసిన ప్రళయ క్షిపణులను వరుసగా రెండు సార్లు విజయవంతంగా ప్రయోగించింది. అతి తక్కువ సమయంలో రెండు క్షిపణులను సాల్వో విధానంలో ప్రయోగించి, వాటి సామర్థ్యాన్ని నిరూపించింది.ప్రళయ క్షిపణి ఘన 2 లో..

## అడ్వకేట్ జనరల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



మనగళం, కర్నూలు సిటీ : అడ్వకేట్ జనరల్ ధమ్మలపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు ఏజీ ఛాంబర్స్‌లో బాలాజీ యలమంజుల జీపీ తోపాటు ఆయన అడ్వకేట్ డైరీ 2026, హైకోర్టు క్యాలెండర్ 2026 ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలాజీ యలమంజుల ఆధ్వర్యంలో అడ్వకేట్ జనరల్ ధమ్మలపాటి శ్రీనివాస్ కు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీనారాయణ, అడ్వకేట్ రాజేంద్రప్రసాద్‌లను శాలువాతో సత్కరించారు. నూతన సంవత్సర వేడుకలలో ప్రభుత్వ ప్లీడర్లు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లు, స్టాండింగ్ కౌన్సిల్‌లు పాల్గొన్నారు. 8 లో..




### నూతన సంవత్సర వేడుకలపై విశాఖలో

## పోలీసు ఆంక్షలు

**- అనుమతి లేని కార్యక్రమాలపై కఠిన చర్యలు - డ్రంకెన్ డ్రైవ్‌లు, భద్రతా తనిఖీలు పటిష్టం**

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా రూపుదిద్దుకుంటున్న విశాఖపట్నంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కిందిస్థాయి పోలీసు అధికారులకు నగర పోలీస్ కమిషనర్ శంక బ్రత బాగ్చీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని కమిషనర్ స్పష్టం చేశారు. అనుమతి లేని ఈవెంట్ల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేడుకలు నిర్వహించాలని భావించే వారు తప్పనిసరిగా ముందుగానే పోలీసుల అనుమతి 2 లో..

## బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ప్రారంభం



- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

2 లో..

## జనవరి 3న వ్యవసాయ శాఖ మంత్రి రాక



2 లో..

## మీ సహకారం మరువం



**- బోయ సమాజిక వర్గాన్ని ఎస్టీ హోదా పునరుద్ధరణ అంశాన్ని లోక్‌సభలో ప్రస్తావించిన ఎంపీ బైరెడ్డి శబరికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**
**- పూలమాలలు, శాలువాలతో సత్కరించిన వాల్మీకులు**

మనగళం, కర్నూలు సిటీ : నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరిని బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయ ఉమ్మడి కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మీ సహకారం 2 లో..

# హాలీవుడ్ స్టైల్ చోరీ

వేస్తున్నారు.ఈ ఘటన గెల్సెన్‌కిర్చెన్ నగరంలో, నార్త్ రైన్-వెస్ట్‌ఫాలియా రాష్ట్రంలో జరిగింది. హాలీవుడ్ సినిమా 'ఓషియన్స్ ఎలెవన్' తరహాలో పక్కా ప్రణాళికతో ఈ దొంగతనం జరిగినట్లు పోలీసులు తెలిపారు. జర్మనీ బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం ఖాతాదారులు తమ లాకర్లకు ఇన్సూరెన్స్ చేయించడం తప్పనిసరి. ఆ ఇన్సూరెన్స్ వివరాల ఆధారంగా, దాదాపు 3,250 లాకర్లలో 3 వేలకు పైగా లాకర్లలో భారీగా విలువైన ఆభరణాలు, వస్తువులు ఉన్నట్లు గుర్తించారు.క్రిస్మస్ సందర్భంగా గురువారం, శుక్రవారాలు బ్యాంకుకు సెలవులు కాగా, శని, ఆదివారాలు సాధారణ సెలవులు కావడంతో బ్యాంకు వరుసగా నాలుగు రోజులు మూసి ఉంది. ఇదే అవకాశంగా భావించిన దొంగలు భారీ పనిముట్లతో రంగంలోకి దిగారు. పార్కింగ్ గ్యారేజ్ నుంచి బ్యాంకు భవనంలోకి సొరంగం తవ్వి, లాకర్ రూంలోకి ప్రవేశించి గంటల తరబడి చోరీకి పాల్పడ్డారు.ఈ వ్యవహారం సోమవారం ఉదయం ఫైర్ అలారం మోగడంతో వెలుగులోకి వచ్చింది. చోరీ విషయం తెలిసిన వెంటనే వందలాది మంది ఖాతాదారులు బ్యాంకు వద్దకు చేరుకున్నారు. అయితే, దర్యాప్తు కొనసాగుతున్న కారణంగా అధికారులు బ్యాంకును మూసివేశారు. ఇదిలా ఉండగా, శుక్రవారం ఉదయం బ్యాంకు పక్కనే ఉన్న గ్యారేజ్ వద్ద నుంచి ముసుగులు ధరించిన కొందరు వ్యక్తులు ఒక ఆడి కారులో వెళ్లినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఆ సమాచారం ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు, దొంగలు ముందుగానే ఒక కారును దొంగిలించి, దానిని ఉపయోగించి ఈ భారీ చోరీకి పాల్పడ్డారని గుర్తించారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టగా, ఈ కేసు జర్మనీలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా సంచలనంగా మారింది.

# ఫరీదాబాద్‌లో కదిలే వ్యాన్‌లో సామూహిక అత్యాచారం




వెళ్లేందుకు వాహనం కోసం వేచి చూస్తుండగా ఓ వ్యాన్ ఆమె వద్ద ఆగింది. ఇంటి దగ్గర దింపుతామని నమ్మించి ఇద్దరు యువకులు ఆమెను వాహనంలోకి ఎక్కించుకున్నారు. అనంతరం వ్యాన్‌ను గుర్గావ్ రోడ్డువైపు మళ్లించి, సుమారు రెండున్నర గంటల పాటు ఆమెపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. బాధితురాలు ఎంత వేడుకున్నా వినిపించుకోకుండా బెదిరింపులకు దిగినట్లు పోలీసులు తెలిపారు.మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఎస్‌జీఎమ్ నగర్‌లోని రాజా చౌక్ సమీపంలో కదులుతున్న వ్యాన్ నుంచి ఆమెను బయటకు తోసేశారు. దీంతో ఆమె ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. రక్తస్రావంతో ఉన్న బాధితురాలు తన సోదరికి సమాచారం ఇవ్వగా, కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆమె ముఖానికి 10 నుంచి 12 కుట్లు వేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నప్పటికీ, తీవ్ర మానసిక షాక్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.బాధితురాలికి వివాహమై ముగ్గురు పిల్లలు ఉన్నారని, భర్తతో విభేదాల కారణంగా కొంతకాలంగా వేరుగా ఉంటోందని పోలీసులు తెలిపారు. ఘటనకు ముందు రోజు రాత్రి తల్లితో గొడవపడి స్నేహితురాలి ఇంటికి వెళ్తున్నట్లు ఆమె సోదరికి సమాచారం ఇచ్చినట్లు వెల్లడైంది.బాధితురాలి సోదరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు, నేరానికి ఉపయోగించిన వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నారు. బాధితురాలు పూర్తిగా కోలుకున్న తర్వాత ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకలపై విశాఖలో పోలీసు ఆంక్షలు

తీసుకోవాలని, నిర్ణయించిన పరిమితికి మించి జనాలను సమీకరించవద్దని సూచించారు.నూతన సంవత్సర వేడుకలకు ముందు నగరవ్యాప్తంగా పెద్ద ఎత్తున మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై తనిఖీలు చేపడతామని సీపీ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రమాదాలు జరిగే అవకాశమున్న బ్లాక్ స్పాట్‌లను గుర్తించి ప్రమాదాల నివారణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.అలాగే ఈవెంట్లు జరిగే ప్రాంతాల నిర్వాహకులు కాలుష్య నియంత్రణ, మున్సిపల్, అగ్నిమాపక శాఖల అనుమతులు తప్పనిసరిగా పొందాలని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకోవాలని, అయితే చట్టాలు, నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# మీ సహకారం మరువం



ఎన్నటికీ మరువం అంటూ వినూత్నంగా వాల్మీకులు శబరి కోడ్ డ్రస్ ( బైరెడ్డి శబరి ఫొటోతో ముద్రించిన టీ షర్టులు) ధరించి కర్నూలు ఆటో నగర్ లోని ఎంపీ నివాసానికి వెళ్లి ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. బైరెడ్డి శబరికి అనుకూలంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. డా. బైరెడ్డి శబరికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం, స్మారక మెమెంటోతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా బైరెడ్డి శబరి ముందస్తు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేయించారు. స్పందించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.... సంఘం నాయకులు, ప్రతినిధులు చూపిన ఆదరణకు ధన్యవాదాలు తెలిపారు. ఈ అంశాన్ని ప్రజాస్వామ్య, రాజ్యాంగ పద్ధతుల ద్వారా ముందుకు తీసుకెళ్లేందుకు తన పూర్తి సహకారం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. నంద్యాల ఎంపీ సహకారం వాల్మీకి, బోయ కుటుంబాల్లో కొత్త ఆశలు, ఆత్మవిశ్వాసాన్ని నింపిందని సంఘం నేత గుజ్జుల గౌరీశ్వర నాయుడు పేర్కొన్నారు. 2025 డిసెంబర్ 02న లోక్‌సభలో వాల్మీకి బోయ సమాజానికి సంబంధించిన ఎస్టీ హోదా పునరుద్ధరణ అంశాన్ని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ప్రస్తావించడం మూలంగానే జాతీయ స్థాయిలో చర్చ జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు గంగాధర్, సుధాకర్ బాబు, ఎస్. వెంకట రెడ్డి, డా. లక్ష్మీనారాయణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహర్షి వాల్మీకి బోయ సంఘం కార్యవర్గ సభ్యులు డా. మండ్ల బోయ సురేష్ నాయుడు (ప్రొఫెసర్, హైదరాబాద్), గుజ్జుల బోయ ఉపేంద్ర నాయుడు (అడ్వకేట్, హైదరాబాద్), హోజిబాబు (బురుజుల), తలారి బోయ లక్ష్మీ నాయుడు (పాత ముచ్చుమర్రి), బోయ వాల్మీకి రమణ (వీ.ఆర్.ఏ., రోళ్లపాడు), బోయ వాల్మీకి రంగనాయకులు (రోళ్లపాడు), బోయ వెంకట సుబ్బయ్య (అలగనూరు), పుల్లయ్య (మిట్టకందాల), ఆనంద్ (వెల్దుర్తి), శ్రీను (కేతవరం) తదితరులు పాల్గొన్నారు


# బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ప్రారంభం

మనగళం, నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన బనగానపల్లి రెవెన్యూ డివిజన్ అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, బనగానపల్లి కొత్త రెవెన్యూ డివిజన్ ప్రారంభంపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారి, సిబ్బంది మరియు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త రెవెన్యూ డివిజన్‌కు డోన్ ఆర్డీఓ నరసింహులు ఇంచార్జి ఆర్డీఓగా పదవీ బాధ్యతలు చేపట్టారని తెలిపారు. గతంలో బనగానపల్లి నియోజకవర్గ పరిధిలోని సంజామల, కొలిమిగుండ్ల మండలాలు నంద్యాల రెవెన్యూ డివిజన్ పరిధిలో, అలాగే బనగానపల్లి, అవుకు, కోవెలకుంట్ల మండలాలు డోన్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండేవని తెలిపారు. ఈ కారణంగా ప్రజలు తమ అవసరాల నిమిత్తం నంద్యాల లేదా డోన్ పట్టణాలకు వెళ్లాల్సి వచ్చి అనేక ఇబ్బందులు, వ్యయ ప్రయాసలు ఎదుర్కొనేవారని వివరించారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, బనగానపల్లి నియోజకవర్గంలోని మొత్తం ఐదు మండలాలను ఒకే రెవెన్యూ డివిజన్ పరిధిలోకి తీసుకురావడం ఆనందకర పరిణామమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఈ కొత్త రెవెన్యూ డివిజన్ ద్వారా పరిపాలన మరింత వేగవంతమై, సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించగలుగుతామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# పొదిలి ఘటనపై సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి, డిసెంబర్ 31 మనగళం,:ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో స్థానిక వ్యాపారి, పోలీసుల మధ్య జరిగిన ఘర్షణ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. స్థానిక ఎస్సై అకారణంగా దాడి చేశారనే వ్యాపారుల ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ నెల 24వ తేదీన సాయంత్రం 5 గంటల సమయంలో పొదిలి పట్టణంలో షాప్ వద్ద లారీ నుంచి ఎరువులను అన్‌లోడ్ చేస్తున్న సందర్భంలో వెంటనే లారీని అక్కడి నుంచి తొలగించాలని పోలీసులు కోరారు. ఈ క్రమంలో అవినాష్ అనే వ్యాపారికి, పట్టణ ఎస్సై వేమనకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం క్రిస్మస్ రోజున రోడ్లపై రద్దీ కారణంగా ట్రాఫిక్‌ను క్లియర్ చేసే సమయంలో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో ఎస్సై లాఠీతో దాడి చేశారని అవినాష్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఆరోపణలు చేశారు.ఈ ఘటనపై వ్యాపార వర్గాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగాయి. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా, ప్రాథమిక విచారణ చేపట్టిన జిల్లా ఎస్పీ ఎస్సై వేమనను వీఆర్‌కు పంపిస్తూ రెండు రోజుల క్రితం ఆదేశాలు జారీ చేశారు. ఘర్షణకు గల కారణాలు, పోలీసుల చర్యలు, వ్యాపారుల ఆందోళన అంశాలపై సీఎం చంద్రబాబు, హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో మాట్లాడారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, సదరు ఎస్సైకు ముందుగా ఛార్జ్ మెమో జారీ చేసి వివరణ తీసుకున్నామని, ప్రాథమిక నివేదిక ఆధారంగా వీఆర్‌కు పంపినట్లు వివరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, సాధారణ ప్రజల పట్ల వ్యవహరించే విషయంలో పోలీసులు మరింత జాగ్రత్తగా ఉండాలని సీఎం సూచించారు.

## ప్రళయ క్షిపణుల విజయవంతమైన
# సాల్వో ప్రయోగం



ఇంధనంతో పనిచేసే అర్ధ బాలిస్టిక్ క్షిపణిగా గుర్తింపు పొందింది. అత్యాధునిక మార్గనిర్దేశం, నావిగేషన్ సాంకేతికతతో రూపొందించిన ఈ క్షిపణి అత్యంత ఖచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం కలిగి ఉంది. వివిధ రకాల లక్ష్యాలపై దాడి చేయడానికి అనువుగా, పలు రకాల యుద్ధ మస్తకాలను మోసుకెళ్లగల సామర్థ్యం దీనికి ఉంది.ఈ ప్రయోగం ద్వారా క్షిపణి విశ్వసనీయత, ఆపరేషనల్ సిద్ధత మరింత బలపడిందని రక్షణ వర్గాలు వెల్లడించాయి. దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతోనే ఇంత అధునాతన క్షిపణులను అభివృద్ధి చేయగలగడం భారత రక్షణ రంగానికి గొప్ప మైలురాయిగా అభివర్ణిస్తున్నారు.డీఆర్‌డీఓ సాధించిన ఈ విజయం భారత సాయుధ దళాల శక్తిని మరింత పెంచడంతో పాటు, దేశ రక్షణలో స్వయం సమృద్ధి దిశగా భారత్ వేగంగా ముందుకు సాగుతోందని స్పష్టంగా చూపిస్తోంది.

# జనవరి 3న వ్యవసాయ శాఖ మంత్రి రాక

**- ఉల్లి పంట నష్టపోయిన రైతులకు పరిహారం పంపిణీ**



మనగళం, కోడుమూరు : ఉల్లి పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జనవరి 3వ తేదీన కోడుమూరు మండల కేంద్రానికి విచ్చేస్తున్నారని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి తెలిపారు. ఈ మేరకు రైతులతో సమావేశం, సభ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి పర్యటన నేపథ్యంలో మండల కేంద్రం కోడుమూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మైదానంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, లెవెలింగ్ చేయించాలని, తాగునీటి సదుపాయాలు, భోజన సదుపాయాలు, సౌండ్ సిస్టం ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ వంటి ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రొటోకాల్ ప్రకారం అందరినీ ఆహ్వానించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. సభకు హాజరయ్యే రైతులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలననారు. రైతులకు అందించనున్న ఉల్లి పంట నష్ట పరిహారం పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వరలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజా కృష్ణా రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్.ఈ మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్ - వాష్ అండ్ గో'





మనగళం, కర్నూలు క్రైం : కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కర్నూలు పోలీసులు వాహనాల డ్రైవర్లకు "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్‌ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు. ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ లలోని నేషనల్ హైవేల లో లారీలు, ప్రవేట్ ట్రావెలింగ్ బస్సులు, ఆర్టీసీ బస్సులు , కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరో వాహనాలను పోలీసులు ఆపి ఆ డ్రైవర్లకు నీటితో ముఖం కడిగించి పంపిస్తున్నారు. వాహనాలను అతి వేగంతో నడపకూడదని, రాంగ్ రూట్ లో వెళ్ళకూడదని, పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోకూడదనిన పోలీసు అధికారులు ఆయా వాహనాల డ్రైవర్లకు తెలియజేస్తున్నారు.

# ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్న కూటమి ప్రభుత్వం

**- ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపై బనాయించిన రౌడీషీట్ ఎత్తివేయాలి**



మనగళం, కర్నూలు సిటీ : విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై పోరాడుతున్నటువంటి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులపై ప్రభుత్వం రౌడీ షీట్ ను ఓపెన్ చేయడం దుర్మార్గమని ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు ఖండించారు. బుధవారం సి ఆర్ భవన్ లో జరిగిన విలేకర్ల ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న మాట్లాడుతూ విద్యార్థులకు యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పైన పోరాటాలు నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపైన ఉద్యమాలకు సంబంధించిన పాత కేసులు తోడి విశాఖపట్నంలో ఐదు మంది విద్యార్థి యువజన నాయకుల పైన రౌడీషీట్ ఓపెన్ చేయడానికి సిగ్గుచేటని ఖండించారు. ఈ ఆలోచనలో తక్షణమే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థి యువజన నాయకత్వం రెండు సంవత్సరాల క్రితం వైసీపీ ప్రభుత్వం బైజు సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆందోళన చేసిన నాయకుల పైన అప్పటి ప్రభుత్వం కేసు పెట్టడం జరిగిందన్నారు. నేడు రెండు సంవత్సరాల తర్వాత పాత కేసులు అన్నీ తోడి విద్యార్థి యువజన నాయకుల పైన రౌడీషీట్ ఓపెన్ చేశారని మండిపడ్డారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాత కేసులు తొలగిస్తామని అనేక సభలు, సమావేశాలలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, తన కుమారుడు నారా లోకేష్ ఎన్నికల సమయంలో విద్యార్థులు, యువజనలు, ఉపాధ్యాయులు, కార్మికులకు ఉద్యమాలు చేస్తున్నటువంటి అనేక సంఘాలకు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వాళ్లను అణిచివేయాలని రౌడీ షీట్లు, పీడీ యాక్ట్ ఓపెన్ చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. కార్య క్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి అశోక్, ఏఐఎస్ఎఫ్ కోశాధికారి వీరేష్, నాయకులు చంటి, గోవిందరాజు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ కంట్రోల్ రూమ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



మనగళం, కర్నూలు సిటీ : ఆరోగ్యం, విద్య, సంక్షేమ వసతి గృహాలు, సమగ్ర శిశు అభివృద్ధి శాఖలలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం కొరకు సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన నూతన స్పెషల్ కంట్రోల్ రూమ్ (కంప్లైంట్ సెల్) ను జిల్లా కలెక్టర్ డా.సిరి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఫిర్యాదులు గురించి ఆయా శాఖలలో అమలు చేస్తున్న పథకాల అమలు చేయుటకు సలహాలు తీసుకొనుటకు 24 గంటలు అందుబాటులో ఉండి ఆర్థికేతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని, నిధులు అవసరం వున్న సమస్యలు ప్రభుత్వానికి నివేదిక లు తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు స్పెషల్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 4299 ద్వారా వచ్చిన 109 కాల్స్ లో 99 పరిస్కారం అయ్యాయని, పీ హెచ్ సీలలో డాక్టర్ల హాజరు ను వీడియో కాల్స్ ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదన్నారు. పత్రికలలో వివిధ శాఖలపై వచ్చిన వార్తలపై సంబంధిత శాఖధికారుల ద్వారా సమస్యల పరిష్కారం చేయుటకు తీసుకున్న చర్యల పై నివేదికలు తీసుకొవడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెవిన్యూ అధికారిణి వెంకట నారాయణమ్మ, సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 2 వ తేదీ నుండి పాస్ పుస్తకాల పంపిణీ

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని 141 గ్రామాల్లో జనవరి 2 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు నిర్వహించనున్న రెవెన్యూ గ్రామ సభల్లో పాత భూ హక్కు పత్రాల స్థానంలో రైతులకు రాజ ముద్ర తో ఉన్న 94090 కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఒక ప్రకటన లో తెలిపారు.ఆయా గ్రామాల్లో నిర్దేశించిన రోజున రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి, కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. గతంలో పంపిణీ చేసిన భూ హక్కు పత్రాలను వెనక్కు ఇచ్చి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అధికారులు పంపిణీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్వహించనున్న గ్రామ సభల తేదీల గురించి రెవెన్యూ అధికారులు ముందుగానే తెలియచేస్తారని, ఆ రోజున రైతులు గ్రామ సభలకు హాజరై కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ముఖేష్ అంబానీ సంచలన ప్రకటన..

ముంబై డిసెంబర్ 31, 2025 మనగళం, : దేశంలోని అతిపెద్ద పారిశ్రామిక సమూహమైన రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ కీలక ప్రకటన చేశారు. రిలయన్స్ భవిష్యత్ దిశను నిర్ణయించే కృత్రిమ మేధస్సు మానిఫెస్టో ముసాయిదాను ఆయన తాజాగా ఆవిష్కరించారు. ఈ ప్రణాళిక ద్వారా రిలయన్స్‌లో పనిచేస్తున్న 6 లక్షలకు పైగా ఉద్యోగుల ఉత్పాదకతను 10 రెట్లు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అంబానీ వెల్లడించారు. ఇదే సమయంలో ఈ మార్పులు భారత ఆర్థిక వ్యవస్థ, సమాజంపై కూడా 10 రెట్లు ప్రభావాన్ని చూపించేలా రూపకల్పన చేసినట్లు స్పష్టం చేశారు.కృత్రిమ మేధస్సు అనేది కేవలం సాంకేతిక సాధనం కాదని, మానవ చరిత్రలోనే అత్యంత ప్రభావశీలమైన పరిణామమని అంబానీ పేర్కొన్నారు. రిలయన్స్ ఈ మానిఫెస్టో ద్వారా ప్రపంచస్థాయిలో పోటీ పడగల స్వదేశీ లోతైన సాంకేతిక సంస్థగా మారుతుందని చెప్పారు. ఉద్యోగుల పని విధానాలను పూర్తిగా మార్చడం, వ్యాపార ఫలితాలను వేగవంతం చేయడం, నూతన ఆవిష్కరణలకు మార్గం వేయడం ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు.మానిఫెస్టో మొదటి భాగం సంస్థలో అంతర్గత పరివర్తనపై దృష్టి సారిస్తుందని అంబానీ వివరించారు. రిలయన్స్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న కొనుగోలు నుంచి చెల్లింపు, ఆర్డర్ నుంచి ఆదాయం, నియామకం నుంచి పదవీ విరమణ, ప్లాంట్ నుంచి పోర్ట్ వరకు ఉన్న ప్రధాన ప్రక్రియలను పూర్తిగా పునర్వ్యవస్థీకరించనున్నారు. మాన్యువల్ జోక్యాన్ని తగ్గిస్తూ, తక్షణ సమాచారం, వేగవంతమైన నిర్ణయాలు, నాణ్యత పెరిగేలా ఈ వ్యవస్థలను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.పునరావృత పనులను తగ్గించేందుకు కృత్రిమ మేధస్సు ఆధారిత ఆటోమేషన్‌ను విస్తృతంగా వినియోగించనున్నారు.

# పదవ తరగతి మంచి భవిష్యత్తుకు పునాది

**- విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



మనగళం, కర్నూలు సిటీ : పదవ తరగతి మంచి భవిష్యత్తుకు పునాది అని, విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. బుధవారం కల్లూరు మండలం ఏ. గోకులపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో 100 రోజుల ప్రణాళికను సమర్ధవంతంగా అమలు చేసి, 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ కు సూచించారు. సి, డి గ్రేడ్ విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపించి, వారిని బాగా చదివించాలన్నారు. విద్యార్థులతో మాట్లాడి, ఎలా చదవాలి, మార్కులు ఎలా తెచ్చుకోవాలి అని కలెక్టర్ అవగాహన కల్పించారు. పబ్లిక్ పరీక్షలకు కేవలం 70 రోజుల సమయం మాత్రమే ఉందని, విద్యార్థులు చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రతి రోజు వివిధ నిర్వహించే యూనిట్ టెస్ట్ ల్లో సమాధానాలు రాయలేని వాటిని పదేపదే చదివి, రాయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. వివిధ సబ్జెక్ట్ లలో సులభంగా ఎక్కువ మార్కులు ఎలా సాధించాలి అని చిట్కాలను చెప్పారు. ప్రతి ఒక విద్యార్థి కచ్చితంగా 85 శాతం మార్కులు తెచ్చుకోవాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు. వంటగదిని కలెక్టర్ పరిశీలిస్తూ ఈరోజు మెనూ ప్రకారం ఏ భోజనం చేశారని కలెక్టర్ వంట సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంటగదిని చాలా శుభ్రంగా ఉంచుకున్నారని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక శాఖ కు " సెస్ " చెల్లించాలి



**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : అన్ని రాష్ట్ర ప్రభుత్వ శాఖలు చేయిస్తున్న నిర్మాణ పనులకు సంబంధించిన ఖర్చు మొత్తం నుండి ఒక శాతం సెస్ ను కార్మిక శాఖకు వెంటనే చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి చైర్మన్ గా వ్యవహరిస్తూ జిల్లా కార్మిక శాఖ సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ, ఇతర కార్మికుల సంక్షేమం కొరకు సెస్ ఆక్ట్ 1996 నిబంధనలు 1998 ను రూపొందించారన్నారు. భవన నిర్మాణ చట్టం ప్రకారం పది మంది కంటే ఎక్కువ మంది పని చేసే పనుల యందు నిబంధనల మేరకు వారు ఖర్చు చేసే మొత్తం నుండి ఒక శాతం సెస్ ను మినహాయించి ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వ భవన నిర్మాణ శాఖ కార్మిక సంక్షేమ బోర్డు , విజయవాడ కు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చలానా లేదా డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలని ఆదేశించారు. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి వెచ్చిస్తుందన్నారు. అసిస్టెంట్ కమిషనర్ సీతాలక్ష్మి మాట్లాడుతూ... మున్సిపాలిటీ పనుల యందు సెస్ సక్రమంగా వస్తుందని, మిగిలిన పెద్ద శాఖ నుంచి సరిగా రావడం లేదన్నారు. ఆ శాఖల వారు చేస్తున్న పనుల మొత్తానికి సెస్ ను మినహాయించు కోవాలని కోరారు. డిప్యూటీ లేబర్ కమిషనర్ వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ కు , అధికారులకు సెస్ వివరాలు , చేయవలసిన విధి విధానాలు సమర్పించవలసిన ప్రొఫార్మాల గురించి వివరించారు. సమావేశంలో జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ లు సీతా లక్ష్మి, సాంబశివ , డెప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు , జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , డ్వామ పిడి వెంకటరమణయ్య , డిప్యూటీ కమిషనర్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఇంచార్జ్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ కృష్ణ, అడిషనల్ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎడి ఇండస్ట్రీస్ డేనియల్, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, డిపిఓ భాస్కర్, సిపిఓ భారతి, జిల్లా ట్రెజరీ అధికారి రామచంద్ర రావు, పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల ప్రహారికి అక్రమంగా వేసిన దుకాణాలను తొలగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరికు వినతి

**– ఏపీ మోడల్ స్కూల్ కు తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు వినతి: ఏఐఎస్ఎఫ్**



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలల ప్రహారికి అక్రమంగా వేసిన ప్రవేట్ దుకాణాలను తొలగించాలని ఈరోజు కోడుమూరు పర్యటన కు వచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరిని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి మాట్లాడుతూలి కోడుమూరు పట్టణంలో ఉన్న జివిఆర్ జడ్పీహెచ్ఎస్ బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలలలో విద్యార్థిని, విద్యార్థులు దాదాపుగా 1700 మంది విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలల ప్రహారికి ఆనుకొని అక్రమంగా ప్రైవేట్ దుకాణాలు పెట్టుకొని మత్తుపదార్థాలు సీక్రెట్ టూ పాను, గుట్కాలు వ్యాపారం చేస్తున్నారు. ఈ దుకాణాల వలన విద్యార్థులు చెడువాలవాట్లకు పడి స్కూలుకు రాకుండా బయట తిరుగుతూ ఉన్నారు. అదేవిధంగా పాఠశాలల ప్రహారికి ముందు ట్రాఫిక్ ఎక్కువగా ఉండడంతో విద్యార్థులు స్కూలుకు రావడానికి గాని మరలా తిరిగి ఇంటికి వెళ్ళడానికి గాని ఈ దుకాణాల వలన చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున తక్షణమే పాఠశాలల ప్రహారికి ఆనుకొని అక్రమంగా వేసిన దుకాణాలను తొలగించాలని, అదేవిధంగా ఏపీ మోడల్ స్కూల్ రోడ్డు గుంతలు గుంతలుగా మారి చాలా అధ్వానమైన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు స్కూలుకి వెళ్లాలంటే మరలా తిరిగి ఇంటికి రావాలంటే సహనం చేయలేకపోతున్నారు. వర్షం వస్తే విద్యార్థులు చాలా అవస్థలు ఎదుర్కొని కొంతమంది ఇంటి దగ్గర నుంచి నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి ఉంది. ప్రభుత్వ విద్యను కాపాడే విధంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణమే పాఠశాలల ప్రహారీ అక్రమ వేసిన దుకాణాలను మరియు ఏపీ మోడల్ స్కూల్ రోడ్డు నిర్మాణం చర్యలు చేపట్టాలని వారు కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ స్పందిస్తూ తక్షణమే పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ వినతి పత్రం అందజేయడంలో ఏఐఎస్ఎఫ్ కోడుమూరు మండల కార్యదర్శి ఎస్.అల్తాఫ్ బాషా మండల నాయకులు మహేంద్ర, సాయి తదితరులు పాల్గొన్నారు...

## ఉత్తమ పురస్కారం అందుకున్న గోనెగండ్ల పోలీసులు



ఎస్పీ విక్రాత్ పటేల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న హెడ్ కానిస్టేబుల్ దేవరాజు



ఎస్పీ విక్రాతి పటేల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న కానిస్టేబుల్ కాజా పటేల్

మన గళం: గోనెగండ్లగోనెగండ్ల అప్ గ్రేడ్ పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ యు దేవరాజు, కానిస్టేబుల్ అర్ ఖాజా పటేల్ 2025వ సంవత్సరం లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను కర్నూల్ ఎస్ పి విక్రాంత్ పటేల్ చేతుల ప్రశంసా పత్రాలు అందుకున్నారుహెడ్ కానిస్టేబుల్ యు దేవరాజు చోరికి గురైన మోటర్ సైకిల్స్ రికవరీ లో ఉత్తమ ప్రతిభ కనపరించినందుకు గాను కానిస్టేబుల్ అర్ ఖాజా పటేల్ సి సి టి ఎన్ ఎస్ విభాగం లో ప్రతిభ కనపరించినందుకు గాను వారి సేవలను గుర్తించిన జిల్లా ఎస్ పి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.

## ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన మండల కన్వీనర్ ఖాసీంవాలి...

నందవరం డిసెంబర్ 31 మనగళం న్యూస్ నందవరం మండల పరిధిలోని స్థానిక మాచపురం గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ ఖాసింవలి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల ప్రజలకు మరియు గ్రామీణ ప్రజలకు నాయకులకు అధికారులకు శ్రేయోభిలాషులకు పాత సంవత్సరం వీడి కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తూ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు



## ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్ విజయ రాజ్ ...

నందవరం డిసెంబర్ 31 మనగళం న్యూస్ నందవరం మండల పరిధిలోని స్థానిక మాచపురం గ్రామంలో ఎస్ విజయ రాజు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మిగనూరు ప్రజలకు మండల ప్రజలకు మరియు గ్రామీణ ప్రజలకు నాయకులకు అధికారులకు శ్రేయోభిలాషులకు పాత్రికేయ మిత్రులకు మీడియా మిత్రులకు పాత సంవత్సరం వీడి కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తూ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.



## రూ.104.23 కోట్లు పెన్షన్లు పంపిణీ

**– లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి నగదు అందజేసిన కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**





మనగళం, కర్నూలు సిటీ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద డిసెంబర్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 37 వేల 235 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.104.23 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా కల్లూరు మండలం ఏ.గోకులపాడు గ్రామంలో అల్లా బి, పెద్ద శబాసిం సాహెన్, తిరుపాలు లకు వృద్ధాప్య పెన్షన్, మహమ్మద్ రెహం, కైరున్ బి లకు వికలాంగుల పెన్షన్, కలాం కు అన్న అభయ హస్తం పెన్షన్, శ్రీనివాసులు కు కిడ్నీ వ్యాధి గ్రస్తుల పెన్షన్, వెంకటేష్ కు పూర్తి స్థాయి వైకల్యం పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1వ తేది నూతన సంవత్సర కానుకగా రాష్ట్ర ప్రభుత్వం, ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ఒక రోజు ముందుగానే పంపిణీ చేస్తోందన్నారు.. పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నారా అని కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందిస్తున్నారని లబ్ధిదారులు తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## క్రెసెంట్ హై స్కూల్‌లో రైతుల దినోత్సవంతో పాటు ఘనంగా ముగిసిన వాహ్ చీ వాహ్ ఫుడ్ కార్నివల్ 2025






మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నందు స్థానికంగా గల క్రెసెంట్ ఈఎం హై స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహ్ చీ వాహ్ ఫుడ్ కార్నివల్ 2025 విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సందర్శకుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో ఘనంగా ముగిసింది. విభిన్న రకాల ఆహార స్టాళ్లు, వినోదాత్మక కార్యక్రమాలతో ఈ వేడుక ఆహారం, సంస్కృతి మరియు సమాజ ఐక్యతను ప్రతిబింబించింది.రైతుల దినోత్సవం సందర్భంగా, దేశానికి అన్నం పెట్టే రైతుల అమూల్యమైన సేవలను గుర్తుచేస్తూ పాఠశాల యజమాన్యం వారు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముకని అటువంటి రైతులను మనమంతా కచ్చితంగా టైటిల్ గౌరవించాలని ఆరైతే లేకపోతే మన జీవన మనగడా లేకుండా పోతుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు అలాగే ఆహార వృథాను నివారించాలనే సందేశాలను విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ ఫుడ్ కార్నివల్ ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకత, సహకార భావన మరియు వ్యాపార నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశాన్ని పొందారు. పంట నుంచి భోజనపు పళ్ళెం వరకు ఆహార ప్రయాణంపై అవగాహన కలిగించేలా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వాలంటీర్లు మరియు శ్రేయోభిలాషులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు వారి ఈ సందర్భంగా తెలియజేశారు విద్యతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించడంలో తమ నిబద్ధతను పాఠశాల మరోసారి చాటి చెప్పిందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## టాటా సుమో మళ్లీ రాబోతోందా?..

హైదరాబాద్ డిసెంబర్ 31, 2025 మన గళం : దేశీయ ఆటోమొబైల్ మార్కెట్‌లో వరుసగా కొత్త మోడళ్లతో దూసుకుపోతున్న టాటా మోటార్స్ మరోసారి చర్చకు కేంద్రంగా మారింది. ఇటీవల పాత మోడళ్లను ఆధునిక రూపంలో తిరిగి తీసుకొస్తున్న నేపథ్యంలో, ఒకప్పుడు రోడ్లపై రాజ్యమేలిన టాటా సుమో మళ్లీ వస్తుందా అనే ప్రశ్న వినియోగదారుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అధికారిక ప్రకటన లేకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం సుమో కొత్త అవతారానికి సంబంధించిన డిజైన్ చిత్రాలు వైరల్ అవుతున్నాయి.ఇటీవల టాటా పాత మోడళ్లను ఆధునిక ఫీచర్లతో రీ ఎంట్రీ చేయడంతో, అదే తరహాలో సుమోను కూడా తిరిగి తీసుకురావచ్చనే అంచనాలు బలపడుతున్నాయి. ప్రస్తుతం ఈ విభాగంలో టాటాకు ప్రత్యేకంగా బాక్సీ స్టైల్ మల్టీ పర్పస్ వాహనం లేకపోవడంతో, సుమో రీఎంట్రీ జరిగితే మార్కెట్‌లో మంచి అవకాశాలు ఉన్నాయని ఆటో నిపుణులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది డిజైనర్లు కృత్రిమ మేధస్సు సహాయంతో సుమోను ఆధునిక ఎస్‌యూవీగా పున‘రూపకల్పన చేశారు.వైరల్ అవుతున్న ఈ డిజైన్లలో పాత సుమోకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన బాక్సీ ఆకృతిని అలాగే ఉంచుతూ, కొత్త తరం టాటా కార్లలో కనిపించే స్టైలింగ్ ఎలిమెంట్స్‌ను జోడించారు. ముందు భాగంలో ప్రకాశవంతమైన లోగోతో కూడిన గ్రిల్, విడిపోయిన హెడ్‌లైట్ సెటప్, గట్టి లుక్ ఇచ్చే నల్లటి బంపర్ డిజైన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. దిగువన సిల్వర్ రంగు స్కిడ్ ప్లేట్, ఎరుపు రంగు టో హుక్ వాహనానికి రఫ్ అండ్ టఫ్ లుక్‌ను ఇస్తున్నాయి. కొత్త అల్లాయ్ వీల్స్‌తో పాటు ఎత్తైన గ్రౌండ్ క్లియరెన్స్ కూడా ఈ డిజైన్లలో కనిపిస్తోంది.వెనుక భాగంలో నిలువైన టెయిల్ గేట్ డిజైన్‌తో పాటు మధ్యలో సుమో లోగో, ఎల్‌ఈడీ లైట్ బార్ ఏర్పాటు చేశారు. స్పేర్ వీల్‌ను వెనుక భాగంలో అమర్చడం ద్వారా పాత సుమో గుర్తింపును కొనసాగించారు. అంతర్గతంగా చూస్తే నాలుగు స్పోక్ స్టీరింగ్ వీల్, రోటరీ గేర్ నాబ్, పెద్ద టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, సీటు వెంటిలేషన్ వంటి ఆధునిక సౌకర్యాలు ఊహాత్మకంగా చూపించారు. ఈ డిజైన్లను ఒక ఆటో డిజైనర్ తన సామాజిక మాధ్యమ ఖాతాలో పంచుకోవడంతో, నెటిజన్ల నుంచి భారీ స్పందన వస్తోంది. టాటా సుమో తిరిగి వస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు విస్తృతంగా ఆదరణ లభిస్తుందని, ఇది కుటుంబ వాహనంగా, వాణిజ్య అవసరాలకూ ఉపయోగపడుతుందని చాలామంది అభిప్రాయపడుతున్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## నూతన సంవత్సరం: ఆశలు, సంకల్పాలు, బాధ్యతలు

నూతన సంవత్సర దినోత్సవం అనగానే చాలా మందికి సంబరాలు, శుభాకాంక్షలు, కొత్త కలలు గుర్తుకు వస్తాయి. కానీ ఈ రోజు అసలు అర్థం సంబరాలకే పరిమితం కాదు. ఒక సంవత్సరం ముగిసి మరో సంవత్సరం మొదలవడం అనేది కేవలం క్యాలెండర్ మార్పు మాత్రమే కాదు. ఇది మన జీవితం ఎటు వెళ్తోంది? మన నిర్ణయాలు సరైన దిశలో ఉన్నాయా? అనే ప్రశ్నలను మనకే మనం వేసుకునే సందర్భం. ప్రతి నూతన సంవత్సరం మనకు ఇచ్చే మొదటి పాఠం ఇదేఆత్మపరిశీలన.గత ఏడాది మనందరికీ ఎన్నో అనుభవాలు నేర్పింది. కొందరికి విజయాలు, మరికొందరికి నష్టాలు, ఇంకొందరికి చేదు అనుభవాలు ఎదురయ్యాయి. ఆర్థిక ఒత్తిళ్లు, ఉద్యోగ భద్రతపై ఆందోళనలు, పెరుగుతున్న జీవన వ్యయం ప్రజల జీవితాలను ప్రభావితం చేశాయి. ఈ నేపథ్యంలో నూతన సంవత్సరం కేవలం ఆనందం మాత్రమే కాదు, గతం నుంచి పాఠాలు నేర్చుకుని మరింత జాగ్రత్తగా ముందుకు సాగాల్సిన హెచ్చరిక కూడా.ప్రతి నూతన సంవత్సరం ఆరంభంలో తీసుకునే సంకల్పాలు చాలా గొప్పగా ఉంటాయి. ఆరోగ్యం, కుటుంబం, ఆర్థిక స్థిరత్వం, వ్యక్తిగత అభివృద్ధి ఇలా అనేక లక్ష్యాలు మన ముందుకు వస్తాయి. అయితే సమస్య సంకల్పాల సంఖ్యలో కాదు, వాటి అమలులోనే ఉంది. కొన్ని రోజుల ఉత్సాహం తర్వాత సంకల్పాలు మసకబారిపోతాయి. నూతన సంవత్సరం మనకు గుర్తు చేయాల్సిన విషయం ఒకటేనిరంతర కృషి లేకుండా ఏ మార్పు నిలబడదు.వ్యక్తిగత జీవితంలో మార్పు ఎంత అవసరమో, సామాజిక బాధ్యత కూడా అంతే కీలకం. ప్రతి పౌరుడు తన చిన్న పాత్రను నిజాయితీగా నిర్వర్తిస్తేనే పెద్ద మార్పు సాధ్యం. రోడ్డు మీద చెత్త వేయకపోవడం, చట్టాలను గౌరవించడం, ఇతరుల హక్కులను గుర్తించడం ఇవి చిన్న విషయాల్లా కనిపించినా, సమాజాన్ని బలపరిచే మూలస్తంభాలు.నూతన సంవత్సరం సమాజానికి మరో సందేశం ఇస్తుంది సహనం. అభిప్రాయ భేదాలు సహజం. కానీ అవి ద్వేషంగా మారితేనే సమస్యలు మొదలవుతాయి. పరస్పర గౌరవం, సంభాషణ, సహనమే ప్రజాస్వామ్యానికి బలం. కొత్త ఏడాది ఈ విలువలను మళ్లీ గుర్తు చేయాలి.యువతకు ఈ నూతన సంవత్సరం అత్యంత కీలకం. చదువు పూర్తయ్యాక ఉద్యోగం దొరుకుతుందా? నైపుణ్యాలు సరిపోతాయా? అనే ప్రశ్నలు యువతను వెంటాడుతున్నాయి. ఈ సమయంలో నిరాశకు లోనవకుండా, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టడం అవసరం. త్వరిత ఫలితాల కోసం కాకుండా, దీర్ఘకాల లక్ష్యాలతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది.విద్యా రంగంలోనూ నూతన సంవత్సరం ఆలోచనలకు దారి తీయాలి. చదువు మార్కులకే పరిమితం కాకుండా, జీవితానికి ఉపయోగపడే నైపుణ్యాల వైపు మళ్లాలి. ఆలోచన శక్తి, సమస్య పరిష్కార నైపుణ్యం, సృజనాత్మకతఇవే రాబోయే కాలంలో యువతను నిలబెట్టే ఆయుధాలు.కుటుంబ వ్యవస్థ కూడా నూతన సంవత్సరంతో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. బిజీ జీవితాల్లో కుటుంబానికి సమయం తగ్గిపోతున్న వేళ, సంబంధాలను బలపరచుకోవడం అత్యవసరం. మాటలు, సమయం, అనుబంధం ఇవి లేకుండా కుటుంబం నిలబడదు. నూతన సంవత్సరం కుటుంబ విలువలను మళ్లీ గుర్తు చేసే రోజు కావాలి.ఆర్థిక పరంగా చూస్తే, కొత్త ఏడాది మరింత జాగ్రత్తను కోరుతోంది. ఆదాయం పెంచుకోవడమే కాకుండా, ఖర్చులను నియంత్రించడం కూడా అవసరం. అప్పుల ఊబిలో కూరుకుపోకుండా, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.మరోవైపు, పాలకులు కూడా నూతన సంవత్సరాన్ని ఆత్మపరిశీలనతో ప్రారంభించాలి. ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేరాయి? అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు చేరాయా? పాలనలో పారదర్శకత ఎంత ఉంది? అనే ప్రశ్నలకు సమాధానాలు వెతకాల్సిన సమయం ఇది.ప్రజాస్వామ్యంలో నూతన సంవత్సరం పాలకులకు మాత్రమే కాదు, ప్రజలకు కూడా బాధ్యతను గుర్తు చేస్తుంది. ఓటు హక్కు వినియోగం, ప్రజా సమస్యలపై చైతన్యం, తప్పులను ప్రశ్నించే ధైర్యం ఇవన్నీ ప్రజాస్వామ్యానికి ప్రాణం.పర్యావరణ పరిరక్షణ కూడా ఈ నూతన సంవత్సరంలో ముఖ్య అంశంగా మారాలి. అభివృద్ధి పేరుతో ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తే, భవిష్యత్తు తరాలు తీవ్రంగా నష్టపోతాయి. నీరు, అడవులు, గాలి ఇవి లేకుండా అభివృద్ధి అర్థంలేనిది.మీడియా పాత్రను కూడా ఈ సందర్భంలో విస్మరించలేం. నిజాలు, బాధ్యతాయుత సమాచారం, ప్రజల సమస్యలపై దృష్టి ఇవే మీడియా కొత్త ఏడాదిలో పాటించాల్సిన ప్రమాణాలు. కంటే సమాజ హితం ముందుండాలి.నూతన సంవత్సరం అనేది ఆశల పండుగ మాత్రమే కాదు, బాధ్యతల గుర్తింపు కూడా. ఆశలు మాటలకే పరిమితం కాకుండా చర్యలుగా మారినప్పుడే నిజమైన మార్పు కనిపిస్తుంది. వ్యక్తి నుంచి వ్యవస్థ వరకూ ప్రతి ఒక్కరూ తమ పాత్రను నిజాయితీగా నిర్వర్తించినప్పుడే సమాజం ముందుకు సాగుతుంది.చివరగా, నూతన సంవత్సరం మనకు ఇచ్చే అతిపెద్ద అవకాశం మళ్లీ ప్రయత్నించడానికి ఉన్న స్వేచ్ఛ. గతం భారంగా కాకుండా మార్గదర్శకంగా మారాలి. ఆశలతో పాటు కట్టుబాటు, సంకల్పాలతో పాటు కృషి జతకలిసినప్పుడే ఈ సంవత్సరం నిజంగా అర్థవంతంగా మారుతుంది. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో సానుకూల మార్పుకు నాంది కావాలని ఆకాంక్షిద్దాం.

# మీ రుణం తీర్చుకోలేము...అరుణ్ నాయక్





మన గళం అవుకు : నంద్యాల జిల్లా అవుకు పట్టణంలో ఏర్పాటు చేసిన 30 పడగల ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అభివృద్ధి పరిచారని ఇంతటి అభివృద్ధిని ఏమిచ్చిన మీ రుణం తీర్చుకోలేమని అవుకు మండలం క్లస్టర్ ఇంచార్జ్ అరుణ్ నాయక్ బుధవారం అన్నారు. బుధవారం అవుకు పట్టణంలోని సి.హెచ్.సి ప్రభుత్వ ఆసుపత్రి నందు థ్యాంక్యూ మినిస్టర్ కార్యక్రమం ను అవుకు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ, సభ్యులు మరియు అవుకు మండల క్లస్టర్ ఇంచార్జి అరుణ్ నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ అరుణ్ నాయక్ మాట్లాడుతూ అవుకు ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కనీస వసతులకు నోచుకోలేక అరకొర వసతులతో, సిబ్బంది లేమితో నిత్యం ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నటువంటి ఆసుపత్రిని, గత సంవత్సరం మంత్రి హోదాలో బిసి జనార్ధన్ రెడ్డి మొదటిసారిగా పర్యవేక్షించడం జరిగింది. నిత్యం అవుకు మరియు కొలిమిగుండ్ల మండలాల ప్రజలు అవుకు ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే చికిత్స తీసుకునే వెసులుబాటు ఉన్న నేపథ్యంలో మంత్రి ఆలోచించి ఆస్పత్రిలో ఉన్నటువంటి వసతులు మరియు సిబ్బంది మొదలగు అన్ని విషయాలు స్థానిక నాయకులు టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయక్ ద్వారా తెలుసుకోవడం జరిగింది. ఆస్పత్రిలో పరికరాలు లేని కొరతను గమనించిన మంత్రి తక్షణమే 25 లక్షల రూపాయల సొంత నిధులతో ఆస్పత్రికి డెంటల్ ఎక్స్రే మరియు రోగులకు ఉపయోగపడే పరికరాలను ఫిబ్రవరి నెలలో ఇప్పించడం జరిగింది.అలాగే గత నెలలో ప్రభుత్వం ద్వారా మరో 26 లక్షల రూపాయలతో ఎక్స్రే మరియు కంప్యూటర్లు మొదలగు సామాగ్రిని మరొకసారి ఇప్పించడం జరిగింది. నేడు మంత్రి సహాయ సహకారాల ద్వారా అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి సుమారుగా 51 లక్షల రూపాయల నిధులతో వచ్చినటువంటి పరికరాలతో అవుకు మరియు కొలిమిగుండ్ల మండలాల ప్రజలకు సరైన వైద్యం జరగడంతో పాటు వైద్యులు కూడా చాలా చక్కగా చూస్తున్నారని ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది. ప్రభుత్వ ఆసుపత్రి కి ఇంత చేసిన మంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆసుపత్రి ఆవరణం లో థ్యాంక్యూ మినిస్టర్ అలాగే ఆసుపత్రి నందు ఉన్న పరికరాల జాబితా బోర్డును ఏర్పాటి చేసి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.అభినయ్ చేతుల మీదగా కేక్ కట్ చేసి రోగులకు బ్రెడ్ మరియు పండ్లు అందజేయడం జరిగింది.కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది మరియు తెలుగు కిట్టు,కుళాయి,పాశం వెంకటేశ్వర్లు,చాకలి కిట్టు,హరి,రాము,తిమ్మయ్య,శేఖర్,క్రిష్ణ మొదలగువారు పాల్గొనడం జరిగింది.

# పర్ల గ్రామంలో పింఛన్ పంపిణీ





మనగళం, కల్లూరు : కల్లూరు మండల పరిధిలోని పర్ల గ్రామంలో బుధవారం టీడీపీ పర్ల రెండవ బూత్ ఇన్ చార్జ్ శివ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఉప్పర సగర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామ గిడ్డయ్య సచివాలయ ఉద్యోగులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు నగదు అందజేశారు. లబ్ధిదారులకు మందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివ, రామ గిడ్డయ్య మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి సర్కార్ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలున్నా సంక్షేమ పథకాలన్నింటీని అమలు చేస్తున్నామన్నారు. ప్రత్యేకించి నూతన సంవత్సరంలో పింఛన్ లబ్ధిదారులు సంతోషంగా వేడుకలు చేసుకునేందుకు ప్రభుత్వం డిసెంబర్ 31వ తేదీననే పింఛన్ అందజేస్తుందని చెప్పారు.

# ఒకే నెలలో రెండు సార్లు పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు





నందవరం డిసెంబర్ 31 మనగలం న్యూస్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు మన్యం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు మరియు మన ప్రియతమ నాయకులు ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి.వి జయ నాగేశ్వర రెడ్డి గారి ఆదేశాల మేరకు నందవరం మండలం నది కైరవడి గ్రామంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందవరం క్లస్టర్ వన్ ఇంచార్జ్ వీరేష్ గారు, గ్రామ పార్టీ అధ్యక్షులు బజారి గారు, బూత్ కన్వీనర్లు తాయన్న గారు, నరసన్న గారు, నాయకులు మహబూబ్ బాషా, నాగరాజు, అమానుల్లా, నాగరాజు, లక్ష్మన్న సుదర్శనం, బుక్ కీపర్లు రాజకుమార్, నరసన్న మరియు సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# డోన్ నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలి




– సిపిఐ జిల్లా కార్యదర్శి చీ రంగ నాయుడు

మన గళండోన్ పట్టణంలోని నక్కి రామన్న భవనం నందు ఈరోజు బుధవారం సిపిఐ నాయకులు కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూమన రాష్ట్రంలో జిల్లాల విభజన పూర్తి అయ్యి గెజిట్ నోటిఫికేషన్ వచ్చిందిని సిపిఐ జిల్లా కార్యదర్శి చీ రంగా నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య లు అన్నారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయండి డోన్ నియోజకవర్గన్ని కర్నూలు జిల్లాలో కలుపుతామని ఎన్నికల ప్రచారంలో డోన్ పాత బస్టాండ్ లో నియోజకవర్గ అభ్యర్థి ప్రస్తుత మీూా కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ని పక్కన పెట్టుకొని ప్రజలకు చెప్పడం వలన డోన్ నియోజకవర్గం ప్రజలు కోట్ల కుటుంబాన్ని నమ్మి ఓట్లు వేసి గెలిపేస్తే ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం సిగ్గు చెటని వారు అన్నారు.రాష్ట్రంలో చాలా జిల్లాలు చర్పులు మార్పులు చేయడం జరిగిందని, మన రాయలసీమలో కూడ అన్నమయ్య జిల్లాలో ఉన్న రాజంపేటని కడప జిల్లాలోకి, రైల్వే కోడూరుని తిరుపతి జిలాలోని మార్పులు చేయడం జరిగిందని, నంద్యాల జిల్లాలోని డోన్ నియోజకవర్గం లో మాత్రమే మార్పులు చేయకుండా పోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మధ్య కాలంలో స్థానిక శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి విలేఖర్లతో చెప్పితే ప్రజల ఆశలు పెంచి, ఇప్పుడు ఆ విషయం మాట్లాడక పోవడం కరెక్ట్ కాదని వారు అన్నారు.ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులుకోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రజలకు చెప్పాలని, లేని పక్షంలో కోట్ల కుటుంబంపైన ఉన్న నమ్మకం కోల్పోతారని, ఎన్నికల సమయం వచ్చి పోటీలో ఉన్న మి కుటుంబపైన ఉన్న నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించడం జరిగిందిని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని వారు కోరారు.ఉమ్మడి రాష్ట్రంలోనే పెద్ద మండలం ప్యాపిలి మండలం అని అటువంటి మండలాన్ని రెండుగా చేస్తామని, జలదుర్గంని మండల కేంద్రంగా చేస్తామని జలదుర్గం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు, ప్యాపిలిలో జరిగిన బహిరంగ సభలో నార లోకేష్ ఇచ్చిన హామీలు కూడ అమలు చేయకపోవడంలో అంతరమేమిటో ప్రజలకు అర్థం అవ్వడం లేదని,హామీలో లేని బనగానపల్లె ని రెవిన్యూ డివిజన్ చేయడం సంతోషం అని వారు ఆనందం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా డోన్ శాసన సభ్యులు డోన్ నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, లేని పక్షం లో స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పుతారని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కన్వీనర్ మోట రాముడు, కోయలకొండ నాగరాజు, మండల కార్యదర్శి నారాయణ లు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యం

- 2025లో నంద్యాల జిల్లా గణనీయమైన ప్రగతి
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి



మనగళం, నంద్యాల : 2025 సంవత్సరంలో నంద్యాల జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పరిపాలన రంగాల్లో గణనీయమైన ప్రగతిని సాధించిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. ప్రజలకు చేరువైన పరిపాలనతో జిల్లాలోని సమస్యలకు వేగవంతమైన పరిష్కార మార్గాలు చూపడమే లక్ష్యంగా పాలన కొనసాగించామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా క్షేత్రస్థాయిలో పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టామని తెలిపారు. ప్రతి నెల ఒకటవ తేదీనే 97 శాతం వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ విజయవంతంగా చేపట్టినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో సాధారణ విస్తీర్ణంతో పోలిస్తే ఈ ఏడాది అదనంగా 65 వేల హెక్టార్ల సాగు విస్తీర్ణాన్ని పెంచినట్లు తెలిపారు. చేపల ఉత్పత్తి రంగంలో 44 వేల మెట్రిక్ టన్నుల నుంచి 67 వేల మెట్రిక్ టన్నుల వరకు ఉత్పత్తిని పెంచినట్లు తెలిపారు. పరిశ్రమల రంగంలో ఈ ఏడాది రెండు నూతన సిమెంట్ పరిశ్రమలను... అల్ట్రాటెక్, రామ్‌కో ఫ్యాక్టరీలను జిల్లాకు తీసుకువచ్చామని తెలిపారు. సోలార్, విండ్ విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి దాదాపు 15 వేల ఎకరాల భూమిని కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారులు 167కె, 340బి, 340సి నిర్మాణాలకు సంబంధించి 100 శాతం భూసేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. కాగిత పాలనకు స్వస్తి చెప్పి జిల్లా స్థాయిలో 100 శాతం ఈ–ఆఫీస్ ద్వారా ఫైళ్ల పరిష్కారం జరుగుతోందని, డివిజన్, మండల కేంద్రాల్లోనూ ఈ–ఆఫీస్ పూర్తిస్థాయిలో అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శాఖల మధ్య సమన్వయంతో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఇనిషియేటివ్స్, మొక్కల నాటకం, రెడ్ క్రాస్ కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం చురుకుగా పాల్గొంటోందని చెప్పారు. ఫీల్డ్ విజిట్స్, గ్రామస్థాయి పర్యటనల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమర్థ అమలులో జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసిందని పేర్కొన్న కలెక్టర్, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ 2026లో మరింత అభివృద్ధి సాధించే దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# ఫిబ్రవరి 28 వరకు లైఫ్ సర్టిఫికెట్లు స్వీకరిస్తాం

మనగళం, నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల నుండి జీవన ధ్రువపత్రాలు (లైఫ్ సర్టిఫికెట్లు) జనవరి 01 నుంచి ఫిబ్రవరి 28 వరకు సబ్ ట్రెజరీలు, జిల్లా ట్రెజరీ కార్యాలయంలో స్వీకరిస్తామని జిల్లా ఖజానా మరియు గణాంకాల అధికారి లక్ష్మీదేవి తెలిపారు. పెన్షనర్లు తమ జీవన ధ్రువపత్రాలను ట్రెజరీ కార్యాలయాల్లోనే కాకుండా, ఆన్‌లైన్ ద్వారా 'జీవన్ ప్రమాణ్' పోర్టల్‌లో ఎక్కడి నుంచైనా సమర్పించవచ్చని, అలాగే మొబైల్ ఫోన్‌లో 'జీవన్ ప్రమాణ్' యాప్ ద్వారా కూడా జీవన ధ్రువపత్రాలు సమర్పించే సదుపాయం ఉందని ఆమె తెలిపారు. పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్ల నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనట్లయితే, సమీపంలోని సబ్ ట్రెజరీ లేదా జిల్లా ట్రెజరీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ నేపథ్యంలో ప్రతి ట్రెజరీ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 28లోపు జీవన ధ్రువపత్రాల నమోదు పూర్తి చేయని పెన్షనర్లకు మార్చి నెల పెన్షన్ నిలిపివేయబడే అవకాశం ఉన్నందున, ప్రతి రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ దారుడు తప్పనిసరిగా నిర్ణీత గడువులోపు తమ జీవన ప్రమాణ్ పత్రాలను నమోదు చేయవలసిందిగా ఆమె కోరారు.

# కలచట్ల గ్రామంలో నాబార్డు వాటర్ షెడ్ అభివృద్ధి పనులపై వర్క్‌షాప్







మన గళంప్యాపిలి కలచట్ల గ్రామంలో ఈరోజు బుధవారంనాబార్డ్ వాటర్షెడ్ కార్యక్రమం ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగానాబార్డ్ నంద్యాల జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ కార్తీక్ పాల్గొని మాట్లాడుతూ, రాబోయే కొత్త సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ రైతులందరూ ఐక్యంగా కలిసి కొత్త రకాల పనులను ప్రారంభించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.గ్రామంలోని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ, పర్యావరణానికి అనుకూలమైన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని రైతులను కోరారు. అలాగే, కలచట్ల గ్రామంలో ముత్యాల సాగు (పెర్ల్ కల్చర్) ప్రక్రియను నాబార్డ్ నిధులతో వాటర్షెడ్ కార్యక్రమాల భాగంగా లోన్ రూపంలో ఒక యూనిట్‌ను స్థాపించి, ఆ యూనిట్‌ను ఆధారంగా చేసుకొని గ్రామంలోని రైతులందరూ అభివృద్ధి చెందాలని సూచించారు.అదేవిధంగా, గ్రామ రైతులు పండించే పంటలను వ్యాల్యూ చైన్ విధానంలో మార్కెట్‌కు చేరవేసే కార్యక్రమాలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా టమోటా పండించే రైతుల కోసం టమోటా వ్యాల్యూ యాడిషన్ యూనిట్లు (కెచ్చప్స్, సాసులు మొదలైనవి తయారు చేసే ఇన్‌స్టిట్యూట్) ఏర్పాటు చేయడానికి సంబంధించిన ప్రతిపాదనలను రాబోయే రోజుల్లో శాంక్షన్ చేయించేందుకు ప్రయత్నం చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.ఇప్పటివరకు గ్రామంలో చేపట్టిన వాటర్షెడ్ పనులను పరిశీలించి, వాటి నాణ్యత, ఉపయోగకరతపై రైతులతో చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం కూడా జరిగింది. ఈ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని, రాబోయే కాలంలో నాబార్డ్ మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను గ్రామానికి తీసుకొస్తుందని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సొసైటీ ఫర్ రూరల్ అండ్ ఎకో డెవలప్మెంట్ సంస్థ అధ్యక్షులు శ్రీ ఏ. దామోదర్ రెడ్డి గారు హాజరై మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి రైతుకు, ప్రతి సభ్యుడికి వాటర్షెడ్ కార్యక్రమాల లబ్ధి అందే విధంగా ఈ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలోకలచట్ల వాటర్షెడ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాకేష్, కోఆర్డినేటర్ శ్రీ ప్రసాద్, ఇంజనీర్ గిడ్డయ్య, వాటర్షెడ్ కమిటీ సభ్యులు మరియు గ్రామంలోని రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వివిధ గ్రామాల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన తాసిల్దార్ శ్రీనివాసులు

- రి సర్వే పై అవగాహన కల్పిస్తున్న అధికారులు...







నందవరం డిసెంబర్ 31 మనగళం న్యూస్ : రైతులు రీసరుకి సహకరించాలి 4 వ ఫేజ్ లో కనకవీడు మరియు హాలహర్వి గ్రామము రీ సర్వే జరుగబోతున్నందున ఈ రోజు కనకవీడు గ్రామము నందు రీ సర్వే పైన ర్యాలీ మరియు అవగాహన సభ తహశీల్దార్ కె. శ్రీనివాసులుఈరోజు కనకవీడు గ్రామం నందు గౌరవ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు. రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్య ప్రసాద్ ఆదేశాలు మేరకు ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వరెడ్డి ఆచరణలో కనకవీడు టీడీపీ పార్టీ అధ్యక్షులు డబ్బా ఈరన్న సమక్షంలో కనకవీడు నందు భూమి రి సర్వేకి సంబంధించి గ్రామ సభ నిర్వహించారు అదే విదంగా ర్యాలీ నిర్వహించారు అధ్యక్షులు మాట్లాడతు గ్రామం లో వున్న ప్రతి రైతు కూడా రి సర్వే కి సకరించాలని ప్రతి పేద వాడు కూడా ఒక సెంట్ భూమి కూడా కోల్పోకూడదని ముఖ్య మంత్రి వర్యులు లక్ష్యమని దీని దృష్టిలో పెట్టుకొని పేదవాడు అన్ని విధాలుగా సులభంగా రెవిన్యూ ఫలాలు అందాలని గత ప్రభుత్వం లో జరిగిన పేద వాడికి అన్యాయని సరిచేసి వారి యొక్క భూమి వారికి చెదలని ప్రతి రైతు రిసర్వే చేసుకోవాలని అ ఏరియా పరిది లోని రైతులుకు వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి వారికీ రి సర్వే సంబదించి ఎప్పటికి అప్పుడు సమాచారం తెలియ జెస్తారని చెప్పడం జరిగింది. రి సర్వే అయిన వెంటనే డిజిటల్ సర్వే అందుబాటులో ఉన్నటుందని గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం లో కనకవీడు టీడీపీ కార్యకర్తలు రీ సర్వే ఉప తహశీల్దార్ మహేష్, మండల సర్వేయరు అక్బర్ బాషా, గ్రామ పెద్దల్లు, పేట సర్పంచ్ ఉదయ్ గౌడ్ కనకవీడు టీడీపీ కార్యకర్తలు జతీశీ పాలుగొనడం జరిగింది.

# అనారోగ్యంతో ఇస్సాకు మృతి

- నివాళులర్పించిన టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి



నందవరం డిసెంబర్ 31 మనగళం న్యూస్ నందవరం మండలం హాలహర్వి గ్రామంలో టిడిపి నాయకులు జి దుబ్బన్న మామ ఇస్సాకు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి మృతి చెందిన ఇస్సాకు భౌతికయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతి చెందిన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.అనంతరం మృతి చెందిన కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు ఎర్రన్న,టిడిపి మండల కార్యదర్శి యం ప్రభుదాసు, నాయకులు చిన్న దావీదు,సురేష్,ఆటో ఆనంద్, ప్రతాప్, జాన్, జాకోబ్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నెలలోనే రెండు పింఛన్లు పంపిణీ



- రాష్ట్ర సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం
- టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్



నందవరం, డిసెంబర్ 31 మనగళం న్యూస్ నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామంలో టిడిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి, ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్,గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు,కాపు వీరారెడ్డి లు పాల్గొని కొత్తగా మంజూరైనా పింఛన్ లను అలాగే వితంతులకు,వృద్ధులు,వికలాంగులకు పింఛను బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నెలలోనే రెండు పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత సీఎం చంద్రబాబుకి దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం మాట మీద నిలబడే ప్రభుత్వం అని అధికారం లోకి వచ్చిన వెంటనే నాలుగు వేలు పింఛన్ ఇంటింటికి వెళ్లి ఇస్తున్నారని రాష్ట్ర సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గొర్రెల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ కడుబూరి,టైలర్ సోమేశ్ స్వామి,ఈరన్న,చాకలి రామకృష్ణ,దమ్మిడి సోమేశ్,మంత్రి రాజు,అర్జున్ యాదవ్,రమేష్,పంచాయతి సెక్రటరీ రవి,సోషల్ వెల్ఫేర్ గిరి,ఎంపిఈఓ ప్రశాంతి సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం కృత్తికానక్షత్రాన్ని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (31.12.2025) ఉదయం ఆలయ ప్రాంగణం లోని శ్రీసుబ్రహ్మణ్య స్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమార స్వామి వారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.



# ఉత్తమ టీడీపీ కార్యకర్త అవార్డు అందుకుంటున్న బి సురేష్

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి చేతుల మీదుగా ఉత్తమ టీడీపీ కార్యకర్త అవార్డు అందుకుంటున్న జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బి సురేష్ నాయుడు. తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభవంతుల విభాగం, స్టీఫెన్ హాకింగ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ కర్నూల్ వారు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ప్రశంస పత్రాలు అనేకమంది అందుకోవాలని విభిన్న ప్రతిభావంతులుకు సమాజంలో వారు చేస్తున్నటువంటి సేవలు ఎల్ల లేనివని అందుకు వారు అంచలంచలుగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుకుంటూ వారికి పూర్తిస్థాయిగా అభినందనలు తెలియజేసుకుంటున్నా అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు



# ముందస్తు కానుకగా ఎన్టీఆర్ భరోసా పింఛన్

**– నంద్యాల జిల్లా వాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రాజకుమారి గణియా**





మనగళం, నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని పెన్షన్‌దారులకు జనవరి నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఒక రోజు ముందుగానే, డిసెంబరు 31వ తేదీన పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని గోపాల్ నగర్‌లో జిల్లా కలెక్టర్ స్వయంగా పాల్గొని, ఎన్టీఆర్ భరోసా పథకం కింద మంజూరైన పెన్షన్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని మొత్తం 2 లక్షల 16 వేల మంది పెన్షన్‌దారులకు రూ.92 కోట్ల మేర ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తాన్ని డిసెంబరు 31వ తేదీననే విజయవంతంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ఆర్థిక భద్రతతో జీవించేందుకు ఈ పెన్షన్ పథకం ఎంతగానో దోహదపడుతోందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా పీ4 (ప్రభుత్వప్రైవేటుప్రజల భాగస్వామ్యం) కార్యక్రమంలో భాగంగా నంద్యాల అర్బన్ పరిధిలోని గోపాల్ నగర్‌కు చెందిన మూరబోయిన రామతులసమ్మను దత్తత తీసుకొని, వారి సంక్షేమం, బాగోగులు పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఉన్నత స్థాయి ప్రజలు కూడా ముందుకు వచ్చి "బంగారు కుటుంబాలకు" చేయూతనిచ్చి, జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రజలందరూ ఆనందంగా ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షిస్తూ జిల్లా వాసులకు జిల్లా కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గోపాల్ నగర్‌కు చెందిన మూరబోయిన రామతులసమ్మకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నాలుగు వేల రూపాయల మొత్తంతో పాటు, నూతన సంవత్సరం సందర్భంగా పండ్లు, మిఠాయిల కిట్, మంచాన్ని జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్నతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ బస్తిపాటి నాగరాజును కలిసిన గుడిసె కృష్ణమ్మ

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును జిల్లా టీడీపీ నూతన అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ , నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిసి శాలువతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ జేమ్స్, టీడీపీ బీసీ సెల్ నాయకులు సత్రం రామకృష్ణలు పాల్గొన్నారు.



# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (31.12.2025) ఉదయం సాక్షి గణపతి స్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహర చవితి రోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజా దికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి. ఈ ఉదయం సాక్షి గణపతి స్వామి వారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.


# వీర భద్రస్వామికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు ( 31.12.2025) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

# క్రెడిట్ కార్డ్ యూజర్లకు బిగ్ అలర్ట్..

హైదరాబాద్ డిసెంబర్ 31, 2025 మనగళం,: రివార్డు పాయింట్లు, క్యాష్‌బ్యాక్, ప్రత్యేక ఆఫర్ల కోసం చాలా మంది క్రెడిట్ కార్డులను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. సక్రమంగా వాడితే ఇవి లాభదాయకంగా మారుతాయి. కానీ అదుపు తప్పితే మాత్రం ఇవే భారీ పన్ను సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆదాయపు పన్ను శాఖ ఇప్పుడు క్రెడిట్ కార్డు లావాదేవీలను క్షుణ్ణంగా పరిశీలిస్తోంది.కొంతమంది తమ స్నేహితులు లేదా బంధువుల ఖర్చులను తమ కార్డులతో చెల్లించి రివార్డు పాయింట్లు సంపాదిస్తున్నారు. ఆ తర్వాత ఆ మొత్తాన్ని నగదు లేదా యూపీఐ ద్వారా తిరిగి తీసుకుంటున్నారు. బయటికి ఇది ఖర్చులా కనిపించినా, వాస్తవంగా అది నిజమైన వినియోగం కాకపోవచ్చు. ఇలాంటి లావాదేవీలను పన్ను శాఖ కల్పిత ఖర్చులుగా పరిగణించే అవకాశం ఉంది.మీ ఆదాయపు పన్ను రిటర్న్‌లో చూపిన ఆదాయం తక్కువగా ఉండి, అదే సమయంలో క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్‌లో ఖరీదైన ప్రయాణాలు, విలాస వస్తువుల కొనుగోళ్లు, భారీ షాపింగ్ కనిపిస్తే వెంటనే అనుమానం వ్యక్తమవుతుంది. ఆధునిక డేటా విశ్లేషణల ద్వారా పన్ను శాఖ ఇలాంటి కేసులను గుర్తించి, ఖర్చుల మూలం గురించి వివరణ కోరవచ్చు.ఇంకొందరు తమ క్రెడిట్ కార్డులను కుటుంబ సభ్యులు, స్నేహితులకు అప్పుగా ఇస్తున్నారు. దానికి బదులుగా నగదు లేదా డిజిటల్ చెల్లింపులు తీసుకుంటున్నారు. ఈ లావాదేవీలకు సరైన లెక్కలు లేకపోతే, ఖర్చులు మీ ఆదాయానికి సరిపోలకపోతే, పన్ను అధికారులు ఆ మొత్తాన్ని మీ వ్యక్తిగత ఆదాయంగా పరిగణించే అవకాశం ఉంది.జీతం పొందే ఉద్యోగుల్లో కొందరు అద్దె మినహాయింపు పొందేందుకు తల్లిదండ్రులు లేదా బంధువులకు అద్దె చెల్లించినట్లు చూపిస్తూ క్రెడిట్ కార్డు ఉపయోగిస్తున్నారు. కానీ వాస్తవ అద్దె ఒప్పందం స్పష్టంగా లేకపోతే, ఇంటి యజమాని తన రిటర్న్‌లో ఆ ఆదాయాన్ని చూపించకపోతే, అద్దె మినహాయింపును పన్ను శాఖ రద్దు చేసే ప్రమాదం ఉంది. అద్దె పేరుతో తిరిగి వచ్చిన మొత్తాలపై కూడా ప్రశ్నలు తలెత్తవచ్చు.అందుకే క్రెడిట్ కార్డులను వినియోగించే సమయంలో జాగ్రత్త అవసరం. రివార్డుల కోసం అసలు అవసరం లేని ఖర్చులు చేయడం, లావాదేవీలను గందరగోళంగా ఉంచడం చివరికి ప్రయోజనాల కంటే పన్ను భారం పెంచే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.




Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP.
Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.